

# కలం ఖరీదు రూ.75లక్షలు

రూ. 75లక్షల విలువైన విస్కాంటీ బ్రాండ్‌కి చెందిన ఈ కలాన్ని ఈమాంటే కంపెనీ భారత్‌లో అందుబాటులోకి తెచ్చింది. దీనిపై 630 వజ్రాలు పొదిగారు. అత్యంత విలాసవంతమైన రకంలో ఉన్న ఇలాంటి కలాలు ప్రపంచ వ్యాప్తంగా కేవలం 39 మాత్రమే ఉన్నాయి. అందులో 11వ కలం ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంది. ఇక్కడి పీపుల్స్ ప్లాజాలో జరుగుతున్న హైదరాబాద్ పుస్తక ప్రదర్శనలో ఈమాంటే స్టాల్లో దీన్ని ప్రదర్శిస్తున్నారు. ఇదే కాకుండా రూ.2.49 లక్షల విలువైన రెండు కలాలు, రూ.3.89 లక్షలు ఖరీదైన మరో కలం కూడా ఇక్కడ ఉన్నాయి. ఈ మేరకు ఈమాంటే ప్రతినిధులు వెల్లడించారు.

– న్యూస్‌టుడే, హైదరాబాద్